www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 25 నవంబర్ 2022

5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

పట్టించుకోకుంటే ప్రమాదమే...



మండపేట : మండపేట పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పలువురు వ్యాపారులు వారి వ్యాపార సంస్థలు ప్రజలకు కనబడేందుకు విద్యుత్ స్తంభాలను ఆక్రమించు కుంటున్నారు. విద్యుత్ వైర్లను ఆనుకుని కట్టడాలు నిర్మిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకున్నట్లు వ్యవహరించడంలేదు పలు విమర్శలకు తావిస్తోంది. మండలంలోని జెడ్.మేడపాడు వంతెనపై పలువురు వ్యాపారులు దుకాణాలను విద్యుత్ స్తంభాల వరకు విస్తరించడంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. దీనిపై విద్యుత్ శాఖ ద్వారపూడి సెక్షన్ ఎఇ జి.వరప్రసాద్ ను వివరణ కోరగా అటువంటి వారికి నోటీసులు ఇస్తామన్నారు.

ఫ్లయ్ ఓవర్ నిర్మాణం ఎప్పటికో..?

కేశవరంలో ప్రజలకు తప్పని ఇబ్బందులు

ప్రజాశక్తి - మండపేట

నిత్యం రద్దీగా ఉండే మండలంలోని కేశవరం ఫ్లైఓవర్ నిర్మాణం ఎప్పటికి జరుగుతుందోనని ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఏళ్ల గడుస్తున్నా ఫ్లై ఓవర్ నిర్మాణం జరగకపోవడంతో ప్రయాణికులు, గ్రామ ప్రజలు ఇబ్బందులు తప్పడంలేదు. రాజమహేంద్రవరం నుంచి సామర్లకోట మధ్య గల రైల్వే లైనులోని ఈ స్టేషన్ మీదుగా ప్రతిరోజు సూపర్ ఫాస్ట్, ఎక్స్‌ప్రెస్, పాసింజర్స్, గూడ్స్ వంటి సుమారు 100 నుంచి 110 రైళ్లు నిత్యం పరుగులు తీస్తుంటాయి. రాజమహేంద్రవరం, బొమ్మూరు హైవేకు చేరుకునేందుకు ఈ మార్గం దగ్గర కావడంతో పాటు పుణ్యక్షేత్రం, రాజానగరం తదితర గ్రామాలకు ఈ రోడ్డు ప్రధాన మార్గం. దీంతో ఎక్కువ మంది ఇదే రహదారిని ఆశ్రయిస్తుంటారు. గ్రామం నుంచి రోడ్డు వెంటనే ఉన్న బస్టాండుకు రావడానికి రైల్వే గేటు దూరంగా ఉండటంతో ప్రజలు రైల్వే పట్టాలను దాటుకుని వెళుతుంటారు. ప్రతి 10 నుంచి 15 నిమిషాలకు రైల్వే గేటు పడుతుండటం, రెండు మూడు రైళ్లు ఒకేసారి వెలుతుండటంతో సుమారు అరగంట సేపు గేటు మూతపడి ఉంటుండటంతో ప్రయాణికులు, ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారు. గంటల తరబడి గేటు మూసి ఉంటున్న నేపథ్యంలో ఎండకు ఎండి వానకు, దుమ్ము, ధూళికి ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. వృద్ధులు, చిన్నారులు పరిస్థితి మరింత ఘోరంగా ఉంది. గేటు తెరచిన తరువాత కూడా కొన్నిసార్లు మరో 5 నుంచి 10 నిమషాల వరకు ట్రాఫిక్ క్లియర్ కాకపోవడంతో వాహనదారులు అష్టకష్టాలు పడుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వెళ్లేవారు అష్టకష్టాలు పడుతున్నారు. కొన్ని సమయాల్లో 108 వాహనం కూడా ఈ ట్రాఫిక్‌లో ఇరుక్కుపోతుండటంతో పరిస్థితి ఇట్టే అర్థం చేసుకోవచ్చు. కనీసం సమీపంలోని స్టేషన్‌లోను కాలినడక వంతెన లేకపోవడంతో ప్రయాణికులకు ఇక్కట్లు తప్పడంలేదు. ఇది ఇలాఉండగా ఇటీవల కాలంలో ఇక్కడ కనీసం పాసింజర్ రైళ్లకు హాల్ట్ లేకపోవడంతో ఈ ప్రాంత ప్రజలు అటు ద్వారపూడి ఇటు రాజమహేంద్రవరం వెళ్ళి ఎక్కాల్సి వస్తుందని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని వారు కోరుతున్నారు.



గేటు పడటంతో నిలిచిన వాహనాలు

ట్రాఫిక్‌తో అవస్థలు పడుతున్నాం...



ప్రతి 10 నుంచి 15 నిమిషాలకు రైల్వే గేటు పడుతుండటం, ఒకేసారి రెండు మూడు రైళ్లు వెలుతుండటంతో సుమారు అరగంటకు పైగా గేటు వేసేస్తున్నారు. రైల్వే గేటు తెరచిన అనంతరం ట్రాఫిక్ క్లియర్ అవ్వడానికి మరింత సమయం పడుతుండటంతో అష్టకష్టాలు పడుతున్నాం. అత్యవసర పరిస్థితులలో రోగులను ఆసుపత్రులకు తరలించేందుకు ఇబ్బందులు పడుతున్నాము.

- ఎస్.మాచర్రావు, సిఐటియు నాయకులు, కేశవరం

త్వరితగతిన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి



రైల్వే గేటు పడిందంటే కొన్ని సమయాల్లో గంటసేపు వరకు నిరీక్షించాల్సి వస్తుంది. దీంతో సమయం అంతా వృధా అవుతుంది. వర్షం వచ్చినపుడు పరిస్థితి మరింత అధ్వానంగా ఉంటుంది. ఇప్పటికైన పాలకులు, అధికారులు స్పందించి త్వరిత గతిన బ్రిడ్జి నిర్మాణం కోసం చర్యలు చేపట్టాలి.

- ఎం.వెంకటేశ్వర్లు, ఆటోడ్రైవర్, ఏడిద



మహాసభలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి ఐవి

వ్యవసాయ సంక్షోభం దేశానికి నష్టం

ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలో వక్తలు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

వ్యవసాయ సంక్షోభానికి గురైతే దేశమే సంక్షోభంలో పడుతుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలో వక్తలు అన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రథమ మహాసభ ముమ్మిడివరంలో గురువారం ప్రారంభమయ్యాయి. సీనియర్ నాయకులు పాము బాలయ్య జెండాను ఆవిష్కరించారు. నాయకులు కుడుపూడి రాఘవమ్మ, సఖిలే సూర్యనారాయణ, పాము బాలయ్య అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. పిడిఎఫ్ ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఎంఎల్‌సి ఐవి మాట్లాడుతూ దేశంలో పాలకులు వ్యవసాయాన్ని పట్టించుకోవడంలేదన్నారు. కనీసం ఏ సభలోనూ దీనిపై చర్చ పెట్టలేదన్నారు. వ్యవసాయ రంగాన్ని బలహీనపరచే కొంతకాలంగా సంఘాలన్నీ ఐక్యంగా పోరాడాలన్నారు. అనేక పథకాలతో ప్రజలను ఉద్దరిస్తున్నామంటూ ప్రభుత్వాలు ఊదరగొడుతున్నాయన్నారు. కానీ ఆ డబ్బంతా ప్రజలదేనని గ్రహించాలన్నారు. మన డబ్బు మనకే పంచి పాలక పార్టీలన్నీ స్వలాభం కోసం ఉపయోగించుకుంటున్నాయన్నారు. దీన్ని అందరూ తిప్పికొట్టాలన్నారు. రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు మాట్లాడుతూ కోనసీమలో ఎదురులంక నుంచి సఖినేటిపల్లి వరకు ఉన్న కొబ్బరి చెట్లను పేదలకు పంపిణీ చేయాలన్నారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి జక్కం శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ దేశానికి వెన్నెముక అయిన వ్యావసాయాన్ని రక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.అనంతరం ఉమ్మడి జిల్లా కార్యదర్శి కారెం వెంకటేశ్వరరావు మూడు సంవత్సరాల నివేదికను ప్రవేశపెట్టారు. దీన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.వ్యవసాయ కార్మిక సంఘం తరఫున కరోనా సమయంలో అనేక సహాయ కార్యక్రమాలు చేశామని తెలిపారు.ఉపాధి హామీ, అక్రమ ఆక్వా చెరువులు, దళితులపై దాడులు, మద్యానికి వ్యతిరేకంగా, ఎన్‌ఆర్‌సి, రైతు నల్లచట్టాలకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు జరిపామని తెలిపారు. వరదల సమయంలో సంఘం ఆధ్వర్యంలో బాధితులకు నిత్యావసరాలు, భోజనాలు అందించామని తెలిపారు. అనంతరం సిఐటియు జిల్లా అధ్యక్షులు జె.సత్యనారాయణ, యుటిఎఫ్ సీనియర్ నాయకులు అబ్బులు, రెడ్డి వీరాస్వామి, మెడికల్ రిప్స్ యూనియన్ నాయకులు శేవరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి కె.కృష్ణవేణి, నాయకులు ఎన్.బలరాం, జి.దుర్గాప్రసాద్, కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ పి.వసంత్ కుమార్, నాయకులు డి.సత్యనారాయణ, కౌలు రైతుసంఘం జిల్లా కార్యదర్శి పేతల రామచంద్రరావు, ఐద్వా జిల్లా కార్యదర్శి టి.నాగ వరలక్ష్మి, పివైఎం నాయకులు ఎస్.రంగా, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు బీర ఎస్తేరు రాణి తదితరులు పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బి.వెంకట్రావు, పి.సత్యనారాయణ, కె.మంగ, ఐ.మంగాదేవి, ఎం.సత్యనారాయణ, టి.శ్రీరామ్మూర్తి, కెవిపిఎస్ నాయకులు నిమ్మకాయల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

తాపేశ్వరం రోడ్డులో ట్రాఫిక్ కష్టాలు

ప్రజాశక్తి - మండపేట

మండపేట - ద్వారపూడి రోడ్డులో గురువారం సాయంత్రం ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తాపేశ్వరం వద్ద సిసి రోడ్డు పనులు జరుగుతున్న నేపథ్యంలో తరచూ ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుంది. దీంతో విద్యార్థులు, ద్విచక్ర వాహనదారులు అవస్థలు పడుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగస్తులు, విద్యార్థులు, ద్విచక్ర వాహనదారులు, ఆటోలతో ఈ రోడ్డు కిక్కిరిసిపోతుంది. భారీ వాహనాల రాకపోకలను ఈ రోడ్డులో నిలిపివేసినప్పటికీ కొన్ని భారీ వాహనాలు ఇదే రోడ్డులో రావడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



మండపేట-ద్వారపూడి రోడ్డులో నిలిచిన ట్రాఫిక్

ప్రతి ఇంటికీ ఆర్థిక చేయూత

ప్రజాశక్తి - మామిడికుదురు

వైసిపి ప్రభుత్వంలో ప్రతి ఇంటికీ ఆర్థిక చేయూత లభిస్తుందని పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు పేర్కొన్నారు. నగరంలో గురువారం నిర్వహించిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సంక్షేమ పథకాలు వివరించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు జాలెం అనూష, కొండేటి వెంకటేశ్వరరావు, కొండేటి వికాస్, తులా గోపాలకృష్ణ, కె.శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ కలయిక జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అమలాపురంలో ఏర్పాటు చేసిన అంబేద్కరీయుల ఆత్మీయ కలయికకు అధిక సంఖ్యలో మండలం నుంచి తరలి వెళ్లేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్టు అంబేద్కర్ జిల్లా సాధన సమితి నాయకులు తెలిపారు. ఉప్పలగుప్తంలో గురువారం సమావేశం నిర్వహించి మండలం నుండి సుమారు 8 వేలమంది తరలి వెళ్లేందుకు ఏర్పాటు చేశామన్నారు. ఎవరికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా సభాస్థలి వద్ద పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశామని అధిక సంఖ్యలో తరలిరావాలని వారు కోరారు. జడ్‌పిటిసి సభ్యులు గెడ్డం సంపదరావు, జెఎసి నాయకులు ఇసుకపట్ల రఘుబాబు, గెడ్డం సురేష్‌బాబు, పినిపే జయరాజు, సాధన సమితి మండల కన్వీనర్ కుంచే బాబులు, కడిమి చిన్నవరాజు, పెట్టా అప్పారావు, ఊటాల రామాంజనేయులు, ఐ.ఉమామహేశ్వరరావు, కాత్రు కృష్ణ, గుత్తాల సుభాష్‌చంద్రరావు, బడుగు శ్రీను, పెయ్యల రమణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనుల వేగవంతానికి ఆదేశం

ప్రజాశక్తి - మండపేట

మండపేట-ద్వారపూడి రోడ్డు పనులను వేగవంతం చేయాలని ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. గురువారం రోడ్డు పనులను ఆయన పరిశీలించిన అనంతరం మాట్లాడారు. రోడ్డు పనులు నత్తనడకన నడుస్తుండడంతో విద్యార్థులు, తాపేశ్వరం, ఇప్పనపాడు, తదితర గ్రామాల ప్రజలతో పాటు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. జనవరి నాటికి పనులు పూర్తి చేస్తామని అధికారులు చెప్పినా పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతుందన్నారు.

వదలని వరుణుడు...

పలుచోట్ల తడిచిన ధాన్యం రాశులు

అయోమయంలో అన్నదాతలు

ప్రజాశక్తి - రామచంద్రపురం, మండపేట

వాయుగుండం ప్రభావంతో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి గురువారం కూడా వరణుడు వదల్లేదు. వర్షాలు కురవడంతో అన్నదాతల్లో ఆందోళన కొనసాగుతూనే ఉంది.



రామచంద్రపురం మండలంలో పనలపై ఉన్న పంట

ఇప్పటికే నూర్పిడి పూర్తయిన ధాన్యం రోడ్ల పక్కనే ఉంది. గురువారం ఉదయం కొద్దిసేపు తెరిపివ్వడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. ధాన్యం ఒబ్బిడి చేసుకునే పనిలో పడ్డారు. మధ్యాహ్నం మళ్లీ భారీ వర్షం కురవడంతో ఎక్కడ పనులు అక్కడ ఆగిపోయాయి. పనలపై ఉన్న పంట మళ్లీ తడిసిపోవడంతో రైతులు అయోమయానికి గురవుతున్నారు. మరో రెండు మూడు రోజులు ఎండ కాస్తే గాని పనులు ప్రారంభమయ్యే పరిస్థితి కనపడటం లేదు. రామచంద్రపురం, కె.గంగవరం మండలంలో ఇప్పటికి 50 శాతం మాత్రమే కోతలు పూర్తయ్యాయి. మిగిలిన పంట అంతా చేలలోనే ఉంది.

ఆలమూరు డివిజన్ పరిధిలోని మండపేట, ఆలమూరు, కపిలేశ్వరపురం మండలాల్లో 4 వేల ఎకరాల్లో 13,670 మంది రైతులు వరి పంటను సాగు చేశారు. ఈ ఏడాది ఖరీఫ్ సాగులో 95 శాతం రైతులు స్వర్ణరకం సాగుచేశారు. వర్షం కారణంగా కళ్ళల్లోనే ధాన్యాన్ని తడవకుండా ఉండేందుకు రైతులు బరకాలు ఏర్పాట్లు నిమగ్నమయ్యారు. ఇదిలా ఉండగా వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.



మండపేట మండలంలో తడిసిన ధాన్యం రాసులు

పోషకాహార లోపాలపై ప్రత్యేక దృష్టి : జెసి

ప్రజాశక్తి - అమలాపురం

గర్భిణులు, బాలింతలు, చిన్నారల్లో పోషకాహార లోపాలను సరిదిద్దేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని జెసి ధాన్యచంద్ర సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అమరావతి నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ, వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్పందన అర్జీలు, పరిష్కార సరళి, రక్తహీనత పోషకాహార లోపాలు, గహ నిర్మాణాలు, వాలంటీర్ల భర్తీ, గడప గడపకు మనప్రభుత్వం, జగనన్న తోడు, కళ్యాణమస్తు సర్టిఫికెట్స్ తదితర అంశాల పురోగతిపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టరేట్ నుంచి జెసి హాజరయ్యారు. అనతరం ఆయన మాట్లాడారు. ప్రస్తుత సీజన్లో నవరత్నాలు పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. రక్తహీనత పోషకాహార లోపాలు సరి దిద్దేందుకు స్త్రీ, శిశుసంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్యశాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. తీవ్ర పోషక ఆహార లోపాల పిల్లలను గుర్తించి విద్యాశాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సమన్వయంతో దిద్దుబాటు చర్యలను వేగవంతం చేయాలన్నారు. జగనన్న తోడుకు సంబందించి అధికారులతో సమావేశం నిర్వహించి లబ్ధిదారుల కు లబ్ధిని చేకూర్చే దిశగా ముందుకు సాగాలన్నారు. స్పందన గ్రీవెన్స్ యాప్‌లో ఫొటోస్ అప్లోడ్ చేసి రీ ఓపెన్‌కు ఆస్కారం లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. వాలంటీర్ల ఖాళీలను సేకరించి ఆయా పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిఒ వి.కష్ణకుమారి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ సిహెచ్‌ఎన్‌వి.కృష్ణారెడ్డి, పిఆర్ ఎస్ఇ చంటిబాబు, సిపిఒ వెంకటేశ్వర్లు, డిఆర్‌డిఎ పీడీ వి.శివశంకర్‌ప్రసాద్ పాల్గొన్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-ఐ పోలవరం

జాతీయ గ్రంథాలయ వారోత్సవాల గురువారం ముగిశాయి. జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం వీధి సురేష్‌బాబు అధ్యక్షతన ముగింపు సభ జరిగింది. వారోత్సవాల సందర్భంగా విద్యార్థులు వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. వారిలో విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దంతులూరి రాఘవరాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విత్తనాల శ్రీనివాస్‌రావు, పిఎంసి చైర్మన్, లైబ్రేరియన్ తదితరులు పాల్గొన్నారు.



సర్టిఫికెట్లు అందిస్తున్న ఎంపిపి, జడ్‌పిటిసి తదితరులు

ఉత్సాహంగా వైజ్ఞానిక ప్రదర్శన


ప్రజాశక్తి - అంబాజీపేట

అంబాజీపేట హైస్కూలులో గురువారం నిర్వహించిన విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన ఉత్సాహంగా సాగింది. ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, జడ్‌పిటిసి సభ్యులు బూడిద వరలక్ష్మి ప్రదర్శనను తిలకించారు. హెచ్‌ఎం బి.హనుమంతరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సర్ సివి.రామన్ చిత్రపటానికి పూలమాలలు వేది నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురికి సన్మానం చేశారు. 120 రకాల ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. సీనియర్స్, జూనియర్స్, సబ్ జూనియర్స్ విభాగాల్లో విజేతలను ఎంపిక యేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు వేగవంతం : మంత్రి వేణు

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఇల్లు లేని వారికి ఇప్పటికే స్థలాలు మంజూరు చేశామని, వీలైనంత త్వరగా వాటిలో గృహ నిర్మాణాలు చేపడతామని బిసి సంక్షేమ శాఖ మంత్రి వేణు తెలిపారు. ఏరుపల్లిలో గురువారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. మూడేళ్లుగా సిఎం జగన్ హయాంలో ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశామన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్థానిక మహిళలు అడిగిన సమస్యలపై మంత్రి స్పందించారు. త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అంబటి భవాని, మార్కెట్ కమిటీ చైర్మన్ పండు గోవిందరాజు, వైసిపి నాయకులు పెట్టా శ్రీనివాస్, పంపన సుబ్బారావు, బత్తుల అప్పారావు, ఎంపిడిఒకీర్తి స్పందన, తహశీల్దార్ తేజేశ్వరరావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, పాల్గొన్నారు




గొల్లవిల్లిలో నీటి వినియోగంపై అవగాహనా ర్యాలీ

తాగునీటి వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

తాగునీటిని సక్రమంగా వినియోగించుకోవాలని లేదంటే భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని సర్పంచ్ జొన్నాడ శ్రీదుర్గ అన్నారు. గొల్లవిల్లిలో గురువారం తాగునీటి వినియోగంపై జల్ జీవన్ మిషన్ సబ్ డివిజన్ కో-ఆర్డినేటర్ ఎం.రమేష్ అవగాహన కల్పించి జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి అందిస్తున్న తాగునీటిని సక్రమంగా వినియోగించాలన్నారు. ఎంపిటిసి సభ్యులు దోని పాటి బాలమ్మ, ఉప సర్పంచ్ మారిశెట్టి దుర్గారావు, జొన్నాడ చిన్ని, మహాలక్ష్మి, గుత్తుల బోసు, పంచాయతీ కార్యదర్శి పరమట సాయి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



రుద్రరాజు ఎన్నికపట్ల హర్షం

ప్రజాశక్తి - అమలాపురం, మండపేట, ఉప్పలగుప్తం

పిసిసి అధ్యక్షునిగా గిడుగు రుద్రరాజు ఎన్నిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. అమలాపురం గడియార స్తంభం సెంటర్‌లో అమలాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంటెద్దు బాబి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు బాణా సంచా కాల్చి, స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాబి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి అయితాబత్తుల సుభాషిణి మాట్లాడారు. రుద్రరాజు నాయకత్వంలో పార్టీకి మళ్లీ పూర్వ వైభవం వస్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో చీకట్ల అబ్బాయి, దేవరపల్లి రాజేంద్రబాబు, ఎం.రామకృష్ణ, డి.విజయలక్ష్మి, కె.శ్రీను తదితరులు పాల్గొన్నారు. మండపేటలో ఎఐసిసి సభ్యుడు కామన ప్రభాకరరావు రుద్రరాజు తదితరులు ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే, మాజీ అధ్యక్షులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు కామన కృతజ్ఞతలు తెలియజేశారు. ఉప్పలగుప్తం చీకట్లపాలెంలోని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు చీకట్ల అబ్బాయి ఇంటి వద్ద గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోలిశెట్టి హరిబాబు అధ్యక్షతన సమావేశం జరిగింది. వర్కింగ్ ప్రెసిడెంట్లుగా జంగా గౌతం, మస్తాన్ వలి, సుంకర పద్మశ్రీ, ప్రోగ్రాం కమిటీ చైర్మన్‌గా మాజీ కేంద్రమంత్రి ఎం. పల్లంరాజు, మీడియా కమిటి చైర్మన్ గా తులసి రెడ్డి,ప్రచార కమిటి చైర్మన్ గా మాజీ ఎంపి జివి.హర్ష కుమార్ లను ఎఐసిసి నియమించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందన్న ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు. సమావేశంలో పిసిసి సభ్యురాలు దోనిపాటి విజయలక్ష్మి, నాయకులు నిమ్మకాయల నాగేంద్రప్రసాద్, ఆకుల వెంకటరెడ్డి నాయుడు, దామిశెట్టి జయ, అరిగెల వాసు తదితరులు పాల్గొన్నారు.



అమలాపురంలో హర్షం వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

తహశీల్దార్, ఆర్ఐలకు ఉద్యోగోన్నతులు

ఆలమూరు : స్థానిక తహశీల్దార్ జి.లక్ష్మీపతికి డిప్యూటీ కలెక్టర్‌గా ఉద్యోగోన్నతి లభించింది. ఈ సంధర్భంగా తహశీల్దార్ మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా పలువురు తహశీల్లార్లకు ఉద్యోగోన్నతి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఈ మేరకు జాబితాను విడుదల చేసిందన్నారు. ఆ జాబితాలో తన పేరు ఉందని తెలిపారు. ఆర్ఐ జానకి రాఘవకి డిప్యూటీ తహశీల్దార్‌గా ఉద్యోగోన్నతి లభించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జీవో ద్వారా జాబితా విడుదల చేసింది. ఈ మేరకు తహశీల్దార్, ఆర్ఐలను పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, సిబ్బంది అభినందించారు.

ప్రజల సహకారంతోనే సంపూర్ణ పారిశుధ్యం

ఆలమూరు : ప్రజల సహకారంతోనే సంపూర్ణ పారిశుధ్యం సాధ్యమని వైసిపి మండల కన్వీనర్, సర్పంచ్ తమ్మన శ్రీనివాసు అన్నారు. చెముడులంకలో పంచాయతీ కార్యదర్శి యు.రేణుక ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుధ్య పనులను సర్పంచ్ శ్రీనివాసు సమక్షంలో నిర్వహించారు. జాతీయ రహదారి ప్రక్కన వేసిన చెత్తను ప్రత్యేక వాహనాల ద్వారా తరలించారు. పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు డి.చంటి, వైసిపి నాయకులు డి.వెంకటేశ్వరరావు, ఎ.వీర్రాజు, ఎన్.సత్యనారాయణ, డి.వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

జాతీయ అవార్డు గ్రహీతకు సన్మానం

రావులపాలెం : నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డు ఆధ్వర్యంలో బెస్ట్ ఆక్వాకల్చర్ హెల్త్‌కేర్ ప్రొడక్ట్స్ తయారీ విభాగంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా ఇటీవల జాతీయ అవార్డు అందుకున్న ఆర్‌డిఎల్ సిఇఒ కొవ్వూరి నరేష్‌కుమార్‌రెడ్డిని మాజీ ఎంఎల్ఎ బండారు సత్యానందరావు గురువారం ఘనంగా సన్మానించారు. రావులపాలెంలోని ఆర్‌డిఎల్ కార్యాలయంలో నరేష్‌కుమార్‌రెడ్డిని కలిసి దుశ్శాలువాతో సన్మానించారు. ఆక్వా రైతులకు మెరుగైన ప్రొడక్ట్స్ అందించి ఆర్‌డిఎల్ సంస్థ భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట గుత్తుల పట్టాభిరామారావు, కె.శ్రీనివాస్, కె.విజయసాగర్, కె.వెంకటేశ్వరరావు, ఎం.శ్రీనివాస్ రెడ్డి, వి.శ్రీనివాసరెడ్డి, ఎస్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కాకినాడ జిజిహెచ్ లో చికిత్స పొందుతున్న చంటి పిల్లాడిని పరామర్శిస్తున్న గౌతమ్ రాజు

చిన్నారిని కాపాడుకుందాం..

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

చంటి పిల్లాడిని కాపాడుకుందాం అని ప్రతి ఒక్కరు వాళ్లకు తోచినంత సహాయం చేయండని సినీనటుడు గౌతమ్ రాజు పిలుపునిచ్చారు. పెదపూడి గ్రామానికి చెందిన ఒక చంటి పిల్లాడు విద్యుత్ షాక్ గురై రెండు కాళ్లు పోగొట్టుకునే వరకు వచ్చిందని ఆ చంటి పిల్ల వాడిని కాపాడుకుందాం ప్రతి ఒక్కరూ చేయూతగా నిలబడదాం అని పెదపూడి ఎస్ఐ పి.వాసు వీడియో సోషల్ మీడియా వాట్సప్ గ్రూపుల్లో ప్రచారం ఉవ్వెత్తిన. గురువారం ఆ వీడియోను పిఠాపురంలో ఆదిమూలం గంగాధర్ రావు సినీ హాస్యనటులు గౌతమ్ రాజు దృష్టికి తీసుకు వెళ్లారు. ఆయన స్పందించి కాకినాడ జిజిహెచ్ హాస్పిటల్లో చికిత్స పొందు తున్న బాలుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం హాస్పిటల్ డాక్టర్లతోను సూపరింటెండెంట్ తోను మాట్లాడి ఆ చంటి బాబుకు కావలసిన మెరుగైన వైద్యం ఏర్పాటు చేయాలని ఆయన వాళ్లను కోరారు. ఈ సందర్భంగా సినీ హాస్యనటులు గౌతమ్ రాజ్ మాట్లాడుతూ ఈ చంటి పిల్లాడిని కాపాడు కుందాం అని ప్రతి ఒక్కరు వాళ్లకు తోచినంత సహాయం చేయండని కోరారు.

సమన్వయంతో పనిచేయాలి

ప్రజాశక్తి - కాజులూరు

సచివాలయ ఉద్యోగులు సమన్వయంతో పని చేస్తూ ప్రభుత్వ పథకాలను పూర్తిస్థాయిలో అమలుపరచేలా చేయాలని ఎంఇఒ కెవివి సత్యనారాయణ కోరారు. ఎంఇఒ సమావేశంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సంక్షేమ సహాయకులు మహిళ పోలీసులు వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. నాడు నేడు పనులు జరిగే కార్యక్రమాల్లో అందరూ సమన్వయంతో పని చేయాలని, పాఠశాలలలో విద్యార్థులు సమస్యలపై ఫిర్యాదు పెట్టే ఏర్పాటు చేవామని దీనిని ప్రతి 15 రోజులకు ఒకసారి మహిళా పోలీసులు తనిఖీ చేసి విద్యార్థుల ఆరోగ్య సమస్యలను తెలుసుకుని తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పనులను తనతోపాటు ఏపి ఎం.అనిల్ కుమార్ పర్యవేక్షిస్తారన్నారు. ఎంపీడీవో ఇందిరాదేవి మాట్లాడుతూ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు, గృహ నిర్మాణాలను వెంటనే పనులు పూర్తి చేసేలా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సిబ్బంది కృషి చేయాలని ఆమె కోరారు. సచివాలయ సంక్షేమ సహాయకులు ప్రభుత్వం అందించే ప్రతి పథకాన్ని పేదలకు అందించాలన్నారు. కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ ఎఇ శ్రీనివాసరావు,. నాడు నేడు జెఇ శ్రీనివాస్, హెచ్ఎం సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రాథమిక దశలో గుర్తిస్తే బోదవ్యాధి నివారణ

ప్రజాశక్తి - పెద్దాపురం

బోద వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించి క్రమం తప్పకుండా మందులు వాడితే పూర్తిగా నివారించవచ్చని పెద్దాపురం జాతీయ బోదవ్యాధి నివారణ కేంద్రం హెల్త్ ఇన్స్పెక్టర్ కె.వీరబాబు అన్నారు. గురువారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ బోధవ్యాధి గుర్తించబడిన వ్యాధిగ్రస్తులకు ప్రతి గురువారం ఈ కేంద్రం ద్వారా రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తున్నామన్నారు. పెద్దాపురం మండల పరిధిలోని పెద్దాపురం పట్టణ పరిధిలో 346 మంది బోద వ్యాధిగ్రస్తులు ఉంటే మండల పరిధిలోని కట్టమూరులో 200 పైగా బోద వ్యాధిగ్రస్తులను గుర్తించామన్నారు. వీరందరికీ క్రమం తప్పకుండా మందులు అందజేస్తున్నా మన్నారు. దోమలు పెరగకుండా చర్యలు చేపడితే ఈ వ్యాధిని పూర్తిగా నివారించవచ్చన్నారు. ప్రతి నెల ఒక మాస్ ఏరియాని ఎంపిక చేసుకుని ఆ ప్రాంతంలో 340 రక్త నమోనాలు సేకరించి పరీక్షలు జరుపుతు న్నామన్నారు. ఫైలేరియా అనుమానం ఉంటే బోధ నివారణ కేంద్రానికి వస్తే పరీక్షలు జరుపు తామన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

ప్రజాశక్తి - ఏలేశ్వరం

స్థానిక నగర పంచాయతీలో 7వ వార్డులో టిడిపి కాకినాడ అధికార ప్రతినిధి పైలబోస్ శంకుస్థాపన చేశారు. 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.34 లక్షల పార్కు, 6 లక్షలతో డ్రైనేజ్, 2 లక్షలతో రోడ్డు పనులకు ఆయన గురువారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఆకుల బాబురావు, సురేష్, గెద్ద రామకృష్ణ, పైలా అయ్యప్ప, కల్లపల్లి శ్రీను, పైలా ప్రసాద్ ఉన్నారు.

ఆధార్ అనుసంధానం వేగవంతం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఓటర్కార్డుతో ఆధార్ అనుసంధాన ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని కాకినాడ నగరపాలకసంస్థ కమిషనర్, కాకినాడ నియోజకవర్గ ఈఆర్వో కె.రమేష్ కోరారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో గురువారం నగరంలోని ఏఈఆర్వోలతో ఈ అంశంపై సమీక్షించారు. కాకినాడ నగరంలోని 233 పోలింగ్స్టేషన్ల పరిధిలో బూత్లెవెల్ అధికారులు ఓటర్ లిస్టు ప్రకారం అనుసంధాన ప్రక్రియ జరుగుతుందో లేదో పర్యవేక్షించాలని సూచించారు. జనవరి నెలాఖరు నాటికి ఈ ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలన్నారు. ఇప్పటి వరకు కాకినాడ పరిధిలో సుమారు 61శాతం అనుసంధానం పూర్తయిందన్నారు వచ్చే ఏడాది జనవరి ఒకటవ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండే యువతను కూడా ఓటర్లుగా నమోదు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈ ఆర్ఓలు వైహెచ్ఎస్ సతీష్, హరిదాస్, కోన శ్రీనివాస్, నాగశాస్త్రులు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

కౌలు రైతు సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

రాష్ట్రంలో కవులు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సీపీఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ అన్నారు. ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో ఆయన కౌలుకు సాగు చేస్తున్న వ్యవసాయ క్షేత్రం లో గురువారం వరి కోత పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వాలన్నారు. కౌలు రైతుల సమస్యను అనుభవ పూర్వకంగా తెలుసుకొని వాటిని పరిష్కరించడమే లక్ష్యంగా తాను కౌలు సాగు చేపట్టినట్లు తెలిపారు. ఆయన వెంట ధర్మవరం సొసైటీ చైర్మన్ చెక్కపల్లి సత్తిబాబు, రామకుర్తి వెంకటరాజా ఉన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

ప్రజాశక్తి-కరప

కరప మండలంలో గొర్రిపూడి ,వేళంగి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు కాకినాడ రూరల్ ఎంఎల్ఎ కురసాల కన్నబాబు శంకుస్థాపన చేశారు. గొర్రిపూడి గ్రామం మెరక పుంత, వంతెన వద్ద, సత్రం కాలువ వద్ద జల జీవన్ మిషన్ నిధులతో మంజూరు అయిన వాటర్ ట్యాంక్ నిర్మాణం, ఇంటింటికీ కుళాయి కనెక్షన్లలకు, మేడిశెట్టి వారి పేటలో రూ.5 లక్షలతోసి రోడ్డు, పల్లిపాలెం పుంతలో రూ.15 లక్షలతో సి.సిడ్రైన్లు ఎస్సీ పేటలో రూ.15 లక్షలతో సిమ్మెంటు రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలకు ఆయన శంకుస్థాపన చేశారు. వేళంగిలోజల జీవన్ మిషన్ నిధులతో మంజూరు అయిన వాటర్ ట్యాంక్ నిర్మాణం మమ ఇంటింటికీ కుళాయి కనెక్షన్లలకుపనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీఎల్ సుబ్బారావు ఎంపీపీ పెంకె శ్రీలక్ష్మీ సత్తిబాబు, గ్రామ సర్పంచ్ సవిలే నీలిమ రాజేష్, సిహెచ్ సుబ్బారావు, సిహెచ్ అప్పలరాజు సాన శ్రీను గారగ జిమ్మీ కె.బీమశంకర్, నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

పలువురికి జ్యోతుల పరామర్శ

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి మండలం మురారి గ్రామానికి చెందిన మాజీ గండేపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కందిరెల్ల బుచ్చయ్య ఇటీవలే మతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు అనంతరం జడ్.రాగంపేట గ్రామానికి చెందిన బొడ్డు సత్యనారాయణ ఇటీవల కిడ్నీ సమస్యతో మృతిచెందారు. వారి కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోతుల మోహనరావు, కందుల చిట్టిబాబు, మురారి గ్రామ టిడిపి అధ్యక్షులు సుంకవిల్లి రాజు, గోరిజాల వెంకన్న దొర, కె. నాయకంపల్లి మాజీ సర్పంచ్ కొండలరావు, ఉండవల్లి బుల్లి రాజు, ఉండవల్లి శ్రీను, జాస్తి చిన్నబాబు, క్లస్టర్ ఇంచార్జ్ బొల్లం రెడ్డి రామకష్ణ, ఉండవల్లి ప్రసాద్, ఆత్కూరి రామచంద్రరావు పాల్గొన్నారు.

పనితీరు మారకుంటే చర్యలు తప్పవు

-శానిటరీ ఇన్స్పెక్టర్లకు కమిషనర్ హెచ్చరిక

ప్రజాశక్తి - కాకినాడ

పారిశుధ్య నిర్వహణలో అలసత్వాన్ని ఏమాత్రం ఉపేక్షించేది లేదని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ కె.రమేష్ స్పష్టం చేశారు. ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీ చరణ్ తో కలిసి గురువారం నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద శానిటరీ ఇన్స్పెక్టర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అనేక ప్రాంతాల నుంచి శానిటరీ ఇన్స్పెక్టర్ల పర్యవేక్షణ లోపంపై ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. కొన్నిచోట్ల సచివాలయ కార్య దర్శులపై బాధ్యతలు వదిలిపెట్టి కొంత మంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఫిర్యాదులు, ఆరోపణలకు ఆస్కారం లేకుండా పనితీరు మెరుగుపరచుకోవాలని కమిషనర్ ఆదేశించారు. ఇకపై పారిశుధ్యంపై తాను ప్రత్యేక పర్యవేక్షణ చేస్తానని, ఎలాంటి లోపం కనిపించినా కఠిన చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో శానిటరీ సూపర్వైజర్లు జిలాని, రాంబాబు, ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

కాకినాడ రామకృష్ణారావుపేట ప్రాంతంలో కమిషనర్ రమేష్ పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. ఆ ప్రాంతంలో ఒక టీ దుకాణం యజమాని డస్ట్ బిన్ ఏర్పాటు చేసుకోకుండా టీ గ్లాసులను రోడ్డు పక్కనే వేయడాన్ని గుర్తించారు. మరోసారి ఇలాగే కొనసాగితే కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. స్థానికంగా రోడ్డు పక్కన చెత్త వేయడాన్ని గుర్తించి అక్కడి శానిటరీ ఇన్స్పెక్టర్, సచివాలయ ఉద్యోగులకు సూచనలు ఇచ్చారు. గురువారం కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు మూడో సర్కిల్ పరిధిలోని కొత్త కాకినాడలో పారిశుధ్య పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తడి-పొడి చెత్తను ప్రజలు వేరువేరుగా ఇస్తున్నారా లేదో పరిశీలించారు. ఇంటింటికీ చెత్త సేకరణ జరుగుతున్న తీరును కూడా ఏ డి సి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కొన్ని ప్రాంతాలలో చెత్తను రోడ్ల పక్కన వేయడాన్ని గుర్తించారు. రాత్రి సమయాలలో గుర్తుతెలియని వ్యక్తులు ఆ చెత్తను వేస్తున్నట్లు పారిశుధ్య సిబ్బంది చెప్పారు. అటువంటి వారిని గుర్తించి గట్టిగా హెచ్చరించాలని, వినకపోతే జరిమానా విధించడంతోపాటు చర్యలు కూడా తీసుకోవాలని ఆయన అక్కడి శానిటరీ ఇన్స్పెక్టర్ రవివర్మ ను ఆదేశించారు. ఆయన వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ రవివర్మ, సచివాలయ సిబ్బంది ఉన్నారు.



సాయిరామకృష్ణను సత్కరిస్తున్న ఎంఇఒ శివరామకృష్ణయ్య, ఉపాధ్యాయులు

సాయి రామకృష్ణకు ఆచార్య అరుణాచల స్మారక పురస్కారం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

ప్రతిష్టాత్మక మైన ఆచార్య పివి అరుణాచలం స్మారక పురస్కారం 2022 అవార్డు గ్రహీత స్థానిక బచ్చు ఫౌండేషన్ మునిసిపల్ హైస్కూల్ హెచ్ఎం తోటకూర సాయి రామకృష్ణకు ఇవ్వడంతో ఆయన గణిత ప్రతిభ కు మరింత ప్రోత్సాహం ఇచ్చినట్లు అయిందని సామర్లకోట మండల విద్యా శాఖ అధికారి వై.శివరామకష్ణ అన్నారు. ఈ సందర్భంగా సాయిరామకృష్ణను పాఠశాల పేరెంట్స్ కమిటీ, స్కూల్ టీచర్ల ఆధ్వర్యంలో సామర్లకోట ఎంఇఒ వై శివరామకృష్ణయ్య ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ చంద లాడ శ్రీని వాసరావు, సప్ప ఆదినారాయణ, వ్యాయామ ఉపాధ్యాయులు తాళ్లూరి వైకుంఠం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

27న బాలమందిరం వార్షికోత్సవం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం మాధవపట్నం జమునానగర్ కాలనీలో అంగర లక్ష్మీకాంతం ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆరేళ్ళు పూర్తిచేసుకుని సప్తమ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ నెల 27వతేదీ ఆదివారం బాలమందిరం సప్తమ వార్షికోత్సవం నిర్వహించనున్నట్లు ట్రస్టు కన్వీనర్ అంగర గోపాలకృష్ణ (కృష్ణశ్రీ) చెప్పారు. గురువారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ సందర్భంగా నిర్వహించే సభకు గ్రామ సర్పంచ్ మేడిశెట్టి సుగుణమ్మ అధ్యక్షత వహిస్తారని, ఆర్జేడి విద్యాశాఖ డి మధుసూదనరావు, కాకినాడ జిల్లా డిఇఒ దాట్ల సుభద్ర, కాకినాడ డివైఇవో ఆర్ జె డెనియల్ రాజు, సామర్లకోట ఎంఇఒ వై శివరామకృష్ణయ్య, యుటీఎఫ్ రాష్ట్ర నాయకులు జి ప్రభాకర వర్మ, నాయకులు తోలెం లోవరాజు, సానా నాగేశ్వరరావులు పాల్గొంటున్నట్లు చెప్పారు.

నూరు శాతం ఆన్లైన్ చేయాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

జగనన్న విద్యా కానుక లబ్ధిదారులందరికీ నూరు శాతం ఆన్లైన్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా సమగ్ర శిక్ష సీఎంఓ అండ్ ఐ ఈ కోఆర్డి నేటర్ చామంతి నాగేశ్వరరావు సూచించారు. గురువారం ఆయన పెద్దాపురం ఎంఇఒ కార్యా లయాన్ని సందర్శించి జగనన్న విద్యా కానుక లబ్ధిదారుల రికార్డులన్నీ పరిశీలించి, సిఆర్పిల పని విధానాలపై సమీక్షించారు. కార్యక్రమంలో ఎంఇఒ సిహెచ్ సత్య నారాయణ, కార్యాలయ సిబ్బంది, సిఆర్పిలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ స్మార్ట్ సిటీ రోడ్ల విస్తరణలో భాగంగా పోల్స్ షిఫ్టింగ్ పనుల నిర్వహిస్తున్న కారణంగా అన్నమ్మఘాటి విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో, వాటర్ వర్క్స్ ఫీడర్ల పరిధిలో ఈ నెల 25వ తేదీ ఉదయం 8.30 గంట నుంచి నుండి 12.30 గంటల వరకు 33/11కెవి విద్యుత్ సరఫరా నిలుపు దల చేస్తున్నట్లు విద్యుత్ శాఖ కాకినాడ డివిజన్ ఎఇ జి.ప్రసాద్ తెలి పారు. అన్నమ్మఘాటి విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో గల ఘాటీ సెంటర్, ముగ్గుపేట, రెల్లిపేట, గాయత్రి నగర్, గణేష్ నగర్, భానువారి వీధి, బొంతువారి వీధి, మహాలక్ష్మి పేట, సత్యవేద కాలనీ, మేకనారాయణమ్మ తోట, బాపూజీ నగర్ ఏరియాలలో విద్యుత్ సరఫరా నిలివేస్తున్నట్లు ఎఇ తెలిపారు. **యు.కొత్తపల్లిల** మండలంలో పలు గ్రామాలకు శుక్రవారం విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఎఇ జీ ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్లో కొత్తగా ఏర్పాటు చేయడం కారణంగా మూలపేట, పొన్నాడ, రామన్నపాలెం, అమరవల్లి, శీలవారిపాకలు, నాగు లపల్లి, ఎండపల్లి, కొండవరం, సొంటివారిపాకలు, కోనపాప పేటలలోఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంటన్న వరకు సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు తెలిపారు.

అమలాపురంలో...

అమలాపురం బాలయోగి ఘాట్ సబ్స్టేషన్లో విద్యుత్ లైన్ల మార్పు నేపథ్యంలో శుక్రవారం ఉదయం 9 గంటలు నుంచి సాయంత్రం 5 గంటల వరకూ విద్యుత్ సరఫరాను నిలిపేస్తామని విద్యుత్ శాఖ డిఇ రవికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.



యువకుడు ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి - ఉంగ్రాజవరం

తాను చేసిన యాక్సిడెంట్ కారణంగా ప్రమాదానికి గురైన వ్యక్తులు డబ్బులు డిమాండ్ చేయడంతో ఈ విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పుకోలేక భయపడి ఒక యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని చివటం గ్రామానికి చెందిన వెలగన సంతోష్ శనివారం రాత్రి తణుకు-ఉంగ్రాజవరం సరిహద్దుల్లో తణుకు రోడ్డుపై పురుగులు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ప్రస్తుతం తణుకు జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంతోష్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కాల్దారి గ్రామానికి చెందిన చీపుళ్ల గోపీమోహనకృష్ణ అనే వ్యక్తి సంతోష్ చేసిన ప్రమాదంలో గాయపడ్డాడు. ప్రమాదానికి గురైన సమయంలో సంతోష్ వద్ద నుంచి రూ.500 తీసుకున్నాడు. అనంతరం మరో రూ.మూడు వేలు తీసుకున్నాడు. 19 తేదీ రాత్రి సంతోష్కు ఫోన్ చేసి మరో రూ.40 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. అడిగిన డబ్బులు ఇవ్వకపోతే పోలీసు కేసు అవుతుందని భయపడిన యువకుడు ఆ విషయంత తల్లిదండ్రులకు చెప్పుకోలేక యువకుడు ఆత్మహత్యా యత్నానికి పాల్పడినట్లు తెలిపారు. ఈ ఘటనపై సంతోష్ తండ్రి మహేశ్వర రావు తణుకు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

గోకవరం హైస్కూల్లో వైజ్ఞానిక ప్రదర్శన

ప్రజాశక్తి-గోకవరం

మండల కేంద్రమైన గోకవరం జెడ్పి పాఠశాలలో హెచ్ఎం ఎం.చిమ్మరాజు దొర ఆధ్వర్యంలో గురువారం వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాఠశాల పిఎంసి చైర్మన్ కణితి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిమ్మరాజు దొర మాట్లాడుతూ ఈ నెల నవంబర్ 22వ తేదీ నుంచి 24వ తేదీ వరకు పాఠశాల స్థాయిలో ఈ వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సైన్స్, గణితంలో అనేక అంశాల్లో సుమారు 100 ప్రాజెక్టును మోడల్స్ వివిధ తరగతి విద్యార్థుల నుండి తయారు చేసి ప్రదర్శించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిఎంసి కమిటీ సభ్యులు మద్దాల లక్ష్మణరావు దాసరి లక్ష్మి ప్రగాఢ నాగమణి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపిపికి బాలోత్సవ కమిటీ ఆహ్వానం

ప్రజాశక్తి -దేవరపల్లి

ఎంపిపి కుప్పాల వెంకట కనక దుర్గారావును దేవరపల్లి బాలోత్సవ కమిటీ సభ్యులు గురువారం కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. బాలోత్సవం జయప్రదానికి సహకరించవలసిందిగా కోరారు. బాలోత్సవం విజయవంతం కావడానికి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఎంపిపి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రధాన కార్యదర్శి బండి సూర్య ప్రకాశ రావు, ఉపాధ్యక్షులు ఉండవల్లి కృష్ణారావు, పప్పు వెంకట రామారావు, పచ్చ రామగోపాల్, కాట్రు భీమరాజు, వెలగా శ్రీనివాసరావు, నలమాటి రామారావు పాల్గొన్నారు.

నిధుల కోసం హెచ్పి గ్యాస్ కంపెనీకి వినతి

ప్రజాశక్తి-గోకవరం

గోకవరం మండలాభివృద్ధి కార్యక్రమాలపై మిత్ర ఫౌండేషన్ ద్వారా హెచ్పి గ్యాస్ నిధులు కేటాయించాలని గోకవరం ఎంపిపి సుంకర శ్రీవల్లి వీరబాబు, హెచ్పి గ్యాస్ కంపెనీ మేనేజర్కు సహకరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మిత్ర ఫౌండేషన్ ద్వారా గోకవరం మండలంలో ప్రతి గ్రామానికీ బోర్వెల్స్, డ్రైనేజీ సిస్టం, మంచినీటి సదుపాయంతో పాటు మహిళా యువతకు టైలరింగ్ సెంటర్స్ యువకుల కోసం కంప్యూటర్ శిక్షణతో పాటు ఉన్నత ఉద్యోగాలపై అవగాహన కల్పించాలని లిఖితపూర్వక వినతిపత్రం అందజేశామని తెలిపారు.

అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వ పాలన

ప్రజాశక్తి-తాళ్లపూడి

అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతితో పాటు ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం పాలన సాగిస్తోందని హోమ్ శాఖ మంత్రి తానేటి వనిత అన్నారు. మండలంలోని వేగేశ్వరపురంలో గురువారం నిర్వహించిన గడపగడపకూ వైసిపి ప్రభుత్వం కార్యక్రమానికి హాజరైన మంత్రి వనిత సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన మంత్రి వనితకు గ్రామ సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావు, ఎంపిటిసి రాయపాటి లక్ష్మణరావు పూలబొకేతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ పోసిన శ్రీలేఖ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

లంక రోడ్ల పనులు పూర్తి

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని బడుగువానిలంకకు చెందిన పొలాలకు వెళ్లే పుంత రోడ్లను ఆరు కిలోమీటర్ల మేర గ్రావెల్ రహదారులుగా అభివృద్ధి చేశామని సర్పంచ్ దూలం వెంకటలక్ష్మి, ఆమె భర్త వైసిపి సీనియర్ నేత దూలం సత్తిబాబు తెలిపారు. ఈ ఏడాది వరదలకు రోడ్లన్నీ కోతకు గురయ్యాయి. నడవడానికి కూడా అవకాశం లేని విధంగా మారాయి. పంట ఉత్పత్తులను ఇదే దారిగుండా తరలిస్తూ పలువురు ప్రమాదాలకు గురయ్యారు. ఈ విషయాన్ని రైతులు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. సర్పంచ్ తన భర్తతో కలిసి ఎంఎల్ఎ చిర్లను కలిశారు. ఆయన ఆదేశాల మేరకు పుంత రోడ్లను అభివృద్ధి చేశామని సర్పంచ్ దంపతులు తెలిపారు. కార్యదర్శి యు.సుప్రియ, నాయకులు పి.తాతాజీ, కె.గంగరాజు, కె.నాగిరెడ్డి, వి.శ్రీధర్, కె.కుమార్ పర్యవేక్షణలో వీటిని పూర్తి చేశామని తెలిపారు.

పశువైద్యశాల ప్రారంభం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ఆత్రేయపురంలో నిర్మించిన పశువైద్యశాలను ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాడి పరిశ్రమ అభివద్ధికి ఎంతగానో కృషి చేస్తుందన్నారు. పశువుల వైద్యం కోసం సంచార వాహనాలు ఏర్పాటు చేసిందన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు బోనం సాయిబాబా, ఎంపిపి కె.అన్నపూర్ణ, ఎంపిడిఒ నాతి బుజ్జి, తహశీల్దార్ అనిల్కుమార్, పంచాయతీ విస్తరణ అధికారి శ్రీనివాస్, పశు వైద్యాధికారి సుబ్బారావు నాయకులు ముదునూరి రామరాజు, కనుమూరి శ్రీనివాసరాజు, కప్పల శ్రీధర్, పోచిరాజు బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

వెంకన్నకు రూ.67.93 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి వెంకటేశ్వరస్వామి దేవస్థానానికి హుండీల ద్వారా రూ.67,93,142 నగదు, 30 గ్రాముల బంగారం, 887 గ్రాముల వెండి సమకూరింది. గురువారం ఆలయ ముఖమండపంలో పలివెల ఉమా కొప్పేశ్వర స్వామివారి దేవస్థానం ఇఒ ప్రసాద్రాజు పర్యవేక్షణలో 29 రోజులు కాలానికి సంబంధించిన హుండీల ఆదాయాన్ని లెక్కించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రుద్రరాజు రమేష్రాజు, ఇఒ సత్యనారాయణ రాజు, సర్పంచ్ బాబూరావు, సత్యనారాయణ, ఎం.వెంకటేశ్వరరావు, ఎం.భాను తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులు ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి -రౌతులపూడి

ఏపీ సీఎం కప్ కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ పోటీలకు ప్రత్తిపాడు ఎంఎల్ఎ పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ సహ కారంతో ఈ నెల 26 న శంఖవరం జడ్పి ఉన్నత పాఠశాలలోపోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ ఎం.గోవిందు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో 18 ఏళ్ళు నిండిన యువతీయువకులు తమ ఆధార్ కార్డు జిరాక్స్ పత్రాలను. పాసుపోర్టు సైజ్ ఫోటోను ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులకు అందజేయాన్నారు.

రావులపాలెం ఎస్ఐగా వెంకటరమణ

ప్రజాశక్తి-రావులపాలెం

రావులపాలెం ఎస్ఐగా పెద్దాపురం పట్టణానికి చెందిన మడికి వెంకటరమణ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన గురువారం బాధ్యతలు చేపట్టారు. రావులపాలెం పోలీస్ స్టేషన్లో దాదాపు నాలుగు నెలలుగా ఎస్ఐ పోస్టు ఖాళీగా ఉంది. దీంతో సురేంద్ర ఇన్ఛార్జిగా వ్యవహరించారు. ఈ నేపథ్యంలో పశ్చిమ గోదావరి జిల్లాలో ఎస్ఐగా పనిచేస్తున్న మడికి వెంకట రమణను రావులపాలెం ఎస్ఐగా నియమితులయ్యారు. ఆయనను పలువురు అభినందించారు.

బాధితులకు సాయం

ప్రజాశక్తి - కొత్తపేట

స్థానిక బాలయోగి పేటలో జరిగిన అగ్నిప్రమాదంలో ఇళ్లు దగ్ధమై సర్వం కోల్పోయిన పాలంగి వెంకన్న కుటుంబానికి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు ఆర్థిక సాయం, నిత్యావసరాలు అందించారు. ఆయన వెంట కె.శ్రీనివాస్, బి.జయలక్ష్మి, వి.మారుతి, పి.ఆశీర్వాదం, పి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

యువతులను వీడియో తీసిన వ్యక్తిపై కేసు

ఆత్రేయపురం : ఇద్దరు యువతులు గదిలో దుస్తులు మార్చుకున్న సమయంలో వీడియోలు తీసిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈనెల 13న వన సమారాధన కోసం కొంత మంది యువతులు లొల్ల లాకుల వద్దకు వచ్చారు. ఇరిగేషన్ కార్యాలయంలో దుస్తులు మార్చుకొంటున్న సమయంలో ఇరిగేషన్ శాఖలో అవుట్ సోర్సింగ్ లస్కర్గా పనిచేస్తున్న విప్పర్తి గంగాధర్ సెల్ఫోన్తో వీడియో తీశాడు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

దాడిపై పోలీసులకు ఫిర్యాదు

ప్రజాశక్తి - రామచంద్రపురం

మూడు నెలలుగా విద్యుత్ బకాయి చెల్లించడం లేదని కోళ్ల గ్రామంలోని ఓన్స్టారెంట్ యజమాని వద్దకు వెళ్లిన విద్యుత్ సిబ్బందిపై దాడి చేయడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. రెస్టారెంట్ కనకాల వెంకటేశ్వరరావు మూడు నెలలుగా విద్యుత్ బిల్లు చెల్లించలేదు.

అమరులను ఆదర్శంగా తీసుకోవాలి

ప్రజాశక్తి - అంబాజీపేట

మాలల అభ్యున్నతికి అండగా నిలబడిన అలుపెరగని పోరాటం చేసి అమరులైన ఎస్సి ప్రజా ప్రతినిధులను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని తొండవరానికి చెందిన ఎస్సి నాయకులు వెన్నపు రాంబాబు పేర్కొన్నారు. ఈనెల 26న రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అమలాపురం ఎర్రవంతెన సమీపంలో నిర్వహించే మాలల ఆత్మీయ సమ్మేళనానికి ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు.

26న మాలల ఆత్మీయ కలయిక

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

ఈ నెల 26న భారత రాజ్యాంగ దినోత్సవ పర్వదినాన ఏర్పాటు చేసిన మాలల ఆత్మీయ కలయిక కార్యక్రమానికి వేలాదిగా తరలి రావాలని మండల కో ఆప్షన్ సభ్యుడు మొసలి స్వర్జన్ రాజు పిలుపునిచ్చారు. గురువారం ఆయన సమనస, రంగాపురం గ్రామాల్లోని యువజన సంఘాలను కలిశారు. వన సమారాధనలో పాల్గొనాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు ఉడుము రామకృష్ణ, రేవు శ్రీను, అంబేద్కర్ జిల్లా సాధన సమితి నాయకులు ములపర్తి సత్యనారాయణ, జల్లి శ్రీను, ముత్తాబతుల రమణ, కొక్కోటి వినోద్, సిద్ధార్థ యూత్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.